చెరువుల్లో నీరు.. చేపల వేట జోరు



సాలార్‌నగర్ ప్రాజెక్టు వద్ద చేపలు పట్టుకున్న యువకులు, అలుగు వద్ద చేపలు పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు

గండేడ్: ఇటీవల భారీ వర్షాలు ప డుతుండడంతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నా యి. వాగులు, వంకల ద్వారా వర్ష పు నీరు వచ్చి చేరుతుండడంతో చే పలకు వల విసురుతున్నారు. మండలంలోని వెన్నాచేడ్, రెడ్డిపల్లి, చి న్నవార్వాల్, పెద్దవార్వాల్, రుసంపల్లి, పగిడ్యాల్, బల్సూర్‌గొండ, స ల్కర్‌పేట్ తదితర గ్రామాల్లో పెద్దపెద్ద చెరువులతో పాటు కుంట లున్నాయి. దీంతోపాటు సాలార్‌నగర్ ప్రాజెక్టు ఉంది. సాలార్‌నగర్ ప్రాజెక్టు మంగళవారం నిండి అలు గు పారింది. ఇటీవల ఊహించని రీతిలో వర్షాలు కురవడంతో గ్రామీణుల్లో ఆనందం చోటుచేసుకుంది.

జోరుగా చేపల వేట

వాగులు, వంకలు పొంగి పొర్లడంతో గ్రామీణులు చేపలవేటపై దృష్టిసారించారు. రెండు రోజులుగా సాలార్ నగర్ ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది. గండేడ్, చెన్నాయిపల్లి, రెడ్డిపల్లి, సాలార్‌నగర్, వెన్నా చేడ్, పెద్దవార్వా ల్, లింగాయిపల్లి గ్రామాల నుంచి వచ్చి ప్రాజెక్టు వద్ద చేపలు పడుతున్నారు. ప్రాజెక్టులో చేపలు ఒక్కొక్కటి రెండు, మూడు కిలోలు ఉండడంతో జనం ఎగబడుతున్నారు. చేపలు బయటికి వెళ్లకుండా మత్స్యకారులు వ ల అడ్డం కట్టినా వరద రావడంతో బయటికి వెళ్తున్నా యి. దీంతో జోరుగా చేపల వేట కొనసాగుతోంది. వెన్నాచేడ్, రెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో చేపల వేట కొనసాగుతున్నది. ఏదీ ఏమైనా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు, కుంటల్లో నీరు వచ్చి చేరుతుండడంతో రైతుల్లో ఆనందం చోటుచేసుకుంది.

క్లుప్తంగా

అప్రమత్తంగా ఉండాలి

• ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడానికి చేరువైందని, అర్ధరాత్రి వరకు లేదా రేపటి లోగా పూర్తిగా నిండి గేట్లను తెరిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోయిల్‌సాగర్ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని కోరారు. సరళాసాగర్‌కు వరద పెరిగి ఆటోమేటిక్ సైఫన్లు తెరుచుకోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఊక చెట్టు వాగు, పెద్ద వాగుల వరద ప్రవాహంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు.

15న కోటి కుంకుమార్చన

స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి పాలమూరు ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా ఈనెల 15న సాయంత్రం 6 గంటలకు కొత్తగంజి బ్రిడ్జి సమీపంలోని శ్రీ నీలకంఠ మల్లికార్జునస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోటి కుంకుమార్చనలో పాల్గొనే మహిళలకు సంస్థ నుంచి పూజా సామగ్రి సమకూర్చడం జరుగుతుందన్నారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్, అన్నదాన కమిటీ అధ్యక్షుడు రఘురాంగౌడ్, ప్రధాన కార్యదర్శి మంతరవి జయశంకర్, కోశాధికారి రాపర్తి శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్షుడు నరసింహరావు, ప్రధాన కార్యదర్శి పాల్కొండ యాదయ్యగౌడ్, సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీయూలో నషాముక్త్ భారత్ కార్యక్రమం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో బుధవారం నషా ముక్త్‌భారత్ కార్యక్రమంలో భాగంగా ఫార్మసీ కళాశాల పీయూ మెయిన్‌గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం నుంచి డ్రగ్స్‌ను బహిష్కరించాల్సిన అవసరం ఉందని, వాటి వల్ల యువత శారీరకంగా మానసికంగా కుంగుబాటుకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. చదువుకునే వయస్సులో వాటి జోలికి విద్యార్థులు వెళ్లకుండా చదువులపై దృష్టి సారించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో రవికాంత్, కరుణాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చిన్న దేవి, ఈశ్వర్‌కుమార్, పర్వతాలు పాల్గొన్నారు.

రైతులకు నోటీసులు

గండేడ్: భూ భారతిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సాలార్‌నగర్ గ్రామంలో రైతులకు నోటీసులు ఇవ్వనున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో మొదట ఐదు గ్రామాలను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టుగా సర్వే పనులు పూర్తి అయ్యాయి. చాలా మంది రైతులకు సంబంధించి పక్కాగా భూములు సర్వే చేయడంలో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా సర్వే చేసి హద్దులు నిర్ణయించి కొత్తగా సర్వే నంబర్లు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రైతులందరికి 9(2) నోటీసులు ఇచ్చి రీ సర్వే చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. దీని ప్రకారం అన్ని పక్కాగా సర్వే చేసి ప్రస్తుతం ఉన్న పేరు విస్తీర్ణం, కొత్త సర్వేనంబర్లు తయారుచేసి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఏడీ సర్వేకు ఇవ్వాలని, దీనికోసం రైతులందరు గురువారం గ్రామంలోని రచ్చకట్ట వద్దకు రావాలని తహసీల్దార్ మల్లికార్జున్‌రావు తెలిపారు.

సీపీఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి బాలకిషన్ పిలుపునిచ్చారు. బుధవారం సురవరం వెంకటరామిరెడ్డి భవన్‌లో సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కె.పద్మావతి, రాము, సురేష్, కె.నర్సింహ, భార్గవి, చాంద్‌బాషా, మెట్టు మహేశ్ పాల్గొన్నారు.

నేడు రేషన్ కార్డుల పంపిణీ

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులను డీలర్లు తీసుకొస్తారని, కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి కార్డులు ఇప్పించాలని కోరారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



మిడ్జిల్‌లో భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ

మిడ్జిల్: హర్‌ఘర్ తిరంగా ర్యాలీ ఆకట్టుకుంది. మండల కేంద్రంలో బుధవారం బీజేవైఎం అధ్యక్షుడు పిట్టల ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో భారీ త్రివర్ణపతాకాన్ని ప్రదర్శించి ఆ కట్టుకున్నారు. ఆజాదికా అమృత్ దివాస్ కార్యక్ర మాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు గుర్తుగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకా న్ని ఎగురవేయాలని ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి సూ చించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మండల అధ్యక్షుడు నరేష్, లక్ష్మారెడ్డి, నరేందర్, మావిళ్ల వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, వాసుదేవ్, శేఖర్, శేఖర్‌రెడ్డి, దేవేందర్, రామకృష్ణ, శివశంకర్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మిడ్జిల్‌లో కొత్త రేషన్‌కార్డులు అందిజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్: పేదల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నో ఏళ్ల నుంచి కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు రేషన్ కార్డులు అందించామన్నారు. పేద లకు సన్న బియ్యం అందించటంతో పాటు వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో రెండేళ్ల గడవక ముందే 22 కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు తీసుకొచ్చినట్లు తెలిపా రు. మిడ్జిల్‌లో 440 కొత్త కార్డులు అందించామ న్నారు. ఇటీవల ఉదండాపూర్ నిర్వాసితులకు విడుదలైన ఆర్‌ఆర్ ప్యాకేజీ డిసెంబర్‌లో పూర్తి అవుతుందన్నారు. ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి, టీపీసీసీ కా ర్యదర్శి రబ్బాని, అధికారులు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు



కుచ్చర్‌కల్‌లో హెల్త్ సబ్‌సెంటర్ తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

రాజాపూర్: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ హెచ్చరించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, కుచ్చర్‌కల్ గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ సబ్ సెంటర్ పనితీరుపై సైతం ఆయన అధికారులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది ప్రాణేష్‌ను సస్పెండ్ చేయాలని డీఈఓని ఆదేశించారు. వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఈఓ వెంకట్రాములు ఉన్నారు.

యథావిధిగా విధులకు హాజరు



గండేడ్ తహసీల్దార్ కార్యాలయం

గండేడ్: విధుల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయిన తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది బుధవారం యథావిధిగా విధులకు హాజరయ్యారు. వివరాల్లోకి వెళితే మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో డీటీ మాధవి, ఆర్‌ఐ యాసిన్, రికార్డు అసిస్టెంట్ రుక్మిణితో పాటు జూనియర్ అసిస్టెంట్లు, ఇతర ఆపరేటర్లు, సిబ్బంది అంతా చెప్పపెట్టకుండా విధులను వదిలి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి తహసీల్దార్ మల్లికార్జునరావుకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదు. తహసీల్దార్ తమను ఇబ్బంది పెడుతున్నారని, దీంతో మానసికంగా వేదనకు గురవుతున్నామని, ఇలా అయితే తాము పనిచేయలేమని, ఈ విషయాన్ని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పి వెళ్లిపోయిన విషయం విదితమే. అనంతరం వారు కలెక్టర్ విజయేందిర బోయికి ఫిర్యాదు చేశారు. దీంతో తాను తహసీల్దార్ కార్యాలయానికి వస్తానని కలెక్టర్ చెప్పడంతో సిబ్బంది వెనుదిరిగారు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మూకుమ్మడిగా సిబ్బంది అంతా వెళ్లిపోవడంతో తిరిగి విధులకు వస్తారో లేదో అని అనుమానాలు చోటుచేసుకున్నాయి. డీటీ మాధవితో పాటు సిబ్బంది విధులకు హాజరయ్యారు. ఎప్పటిలాగే రిజిస్ట్రేషన్లు చేశారు. ఎవరి చాంబర్‌లో వారు తమతమ పనులు చేసుకున్నారు.

మత్తు రహిత సమాజానికి కృషి చేయాలి



భూత్పూర్‌లో విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ, ఎస్‌ఐ



దేవరకద్రలో కళాశాలలో..



అడ్డాకుల కళాశాలలో..

భూత్పూర్: విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని భూత్పూర్ సీఐ రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పాలమూరు ఐటీఐ కళాశాలలో బుధవారం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధ న ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో విద్యార్థుల భాగస్వామం కావాలని, విద్యార్థులు డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం పోలీసు అధికారులకు ఇవ్వాలని సీఐ వివరించారు. ఎస్‌ఐ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చెడుకు దూరంగా ఉండండి

దేవరకద్ర: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, మంచి నడవడికతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్‌ఐ నాగన్న కోరారు. దేవరకద్రలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్ స్థాయిలో ఉండే విద్యార్థులు తమ భవిష్యత్‌కు ఇక్కడే బాటలు వేసుకోవాల్సి ఉంటుందన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అడ్డాకుల: గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అడ్డాకుల ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సిబ్బంది, కానిస్టేబుళ్లు ఉన్నారు.

కేజీబీవీ, హాస్టళ్లలో మెనూ పాటించాలి



నవాబుపేట కేజీబీవీలో విద్యార్థినులకు కొత్త డ్రెస్ అందజేస్తున్న స్పెషల్ అధికారి సునీత

నవాబుపేట: కేజీబీవీ, హాస్టల్‌లలో మెనును విధిగా పాటించాలని సోషల్‌వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్, మండల స్పెషల్ అధికారి సునిత సూచించారు. బుధవారం మండల కేంద్రంలో కేజీబీవీని ఆమె మండల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూతో పాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాజాగా ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్‌ను అందరు పాటించాలని సూచించారు. హాస్టల్ సమస్యలపై ఆరాతీసి వాటిపై కలెక్టర్‌కు సమాచారం అందిస్తామని ఆమె వివరించారు. అనంతరం విద్యార్థినులకు రెండో జత స్కూల్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. సిజనల్ వ్యాధులపై మండల వైద్యాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆరా తీశారు. ఆమె వెంట ఎంపీడీఓ జయరాంనాయక్, ఎంఈఓ నాగ్యానాయక్, ఎస్ఓ మాధవి ఉన్నారు.

15న ద్విచక్ర వాహనాల శబ్ధాలను కట్టడి చేయండి

మెట్టుగడ్డ: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు విద్యార్థులు, ఆకతాయిలు, ద్విచక్ర వాహనాలపై చేసే పెద్దపెద్ద శబ్దాలను కట్టడి చేయాలని సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జానకిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ పంద్రాగస్టు రోజు పట్టణంలో ఉదయం నుంచే విద్యార్థులు, ఆకతాయిలు, ద్విచక్రవాహనాలకు ఉన్న సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్ద శబ్దాలతో గుంపులు, గుంపులుగా బయలుదేరి ఒక్కో వాహనంపై ముగ్గురు నుంచి నలుగురు ప్రయాణిస్తూ, బిగ్గరగా అరుస్తూ ఇతర వాహనదారులను, వృద్ధులను, అమ్మాయిలను, భయభ్రాంతులకు గురిచేస్తూ, ప్రమాదాలకు కారణమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



గండేడ్: మండలంలోని వెన్నాచేడ్ మోడల్ స్కూల్, ఎస్సీ హాస్టళ్లల్లో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ్‌కుమార్ మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్‌ను, వసతులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, నీటివసతి, తదితర సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఆయన వెంట వార్డెన్ మోహన్‌రెడ్డి హెచ్‌ఎం మల్లికార్జున్ ఉన్నారు.

గ్రామకంఠం కబ్జాపై ఫిర్యాదు

నవాబుపేట: మండలంలోని కాకర్‌జాల్ గ్రామంలో గ్రామకంఠం స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బుధవారం గ్రామస్తులు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన 6 గురు వ్యక్తులు తమ పాత ఇళ్లకు ఆనుకుని ఉన్న గ్రామకంఠం స్థలాలను ఎలాంటి అనుమతి లేకుండా ఆక్రమించారని, గ్రామానికి చెందిన ఉమర్ అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశాడు. గ్రామం మధ్యలో ఉన్న స్థలం గ్రామాభివృద్ధికి చాలా అవసరం ఉండగా, దాన్ని కబ్జా చేయటంతో అభివృద్ధికి ఆటంకంగా మారిందని, ఈ విషయంలో చర్యలు తీసుకుని గ్రామకంఠం స్థలం కాపాడాలని ఆయన అధికారులను కోరారు.

యథేచ్ఛగా ఇసుక రవాణా

దేవరకద్ర రూరల్: చౌదర్‌పల్లి–వెంకటాయపల్లి శివారులో ఇసుక అక్రమ రవాణా పట్టపగలు యథేచ్ఛగా జరుగుతోంది. కాకతీయ స్కూల్ సమీపంలోని రైస్‌మిల్ వెనకల కొందరు అక్రమార్కులు కొంత కాలంగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తూ జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. అక్రమార్కులు ఇతరప్రాంతాల నుంచి ఇసుకను తీసుకొచ్చి, దానిని కొంత మొత్తంగా ఫిల్టర్ చేసిన ఇసుకలో కలిపి నాణ్యమైన ఇసుకగా చూపిస్తూ, అధిక ధరలకు విక్రయిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రధాన రహదారికి అనుకొని పట్టపగలు ఇంత పెద్దగా ఇసుక అక్రమ వ్యాపారం జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పీయూలో వీడ్కోలు పార్టీ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోల్ పార్టీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ వర్క్ విద్యార్థులు చదువు పూర్తి అయిన వెంటనే సమాజ సేవ చేస్తూ ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా సిద్ధం కావాలని సూచించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



జడ్చర్ల: వర్షాలు ఉధృతంగా కురుస్తున్న ప్రస్తుత సమయంలో పంటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని పాలెం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు పద్మ, దివ్య, మాధురి, ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ అర్చన, తదితరులు రైతులకు సలహాలు ఇచ్చారు. మండలంలోని గంగాపూర్, కోడుపర్తి, నసరుల్లాబాద్ గ్రామాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపినాథ్, ఏఈఓ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకం

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, పేదల కడుపు నింపడానికి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను ప్రజాప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. బుధవారం శిల్పారామంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 3,340 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చరిత్రాత్మక పథకాలని అన్నారు. కార్యక్రమంలో అ దనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డీఎస్ఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఘన్సీరామ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

మహబూబ్‌నగర్ పట్టణంలోని బోయపల్లి 16వ వార్డులో మాల కులానికి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలం టంకర గ్రామం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించా రు.

యూరియా కోసం రైతుల బారులు



దేవరకద్ర మన గ్రోమోర్ కేంద్రం వద్ద బారులుదీరిన రైతులు

దేవరకద్ర: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరి నిలబడ్డారు. బుధవారం దేవరకద్రలోని మన గ్రోమోర్ కేంద్రం వద్దకు రైతులు పెద్ద ఎత్తున యూరియా కోసం రావడంతో కేంద్రం అంతా రైతులతో నిండిపోయింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని రైతులను క్యూ లైన్‌లో నిలబెట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు ఒక బస్తా యూరియా అందించారు.

పీఏసీఎస్ వద్ద..

దేవరకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం వద్ద రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. అయితే కేవలం ఒక లారీ యూరియా రావడంతో రైతులు బారులు తీరి నిలబడి కొనుగోలు చేశారు. గతంలో యూరియా ఎంత కావాలంటే అంతా పైనుంచి పంపిచే వారని సీఈఓ శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం వారానికి ఒక లారీ యూరియా వస్తున్నదని, దీని వల్ల రైతులకు కావల్సినంతా యూరియా అందించలేక పోతున్నామని తెలిపారు. నాగారం పీఏసీఎస్ వద్ద కూడా రైతులు యూరియా కోసం ఎగబడి కొనుగోలు చేశారు. ఇక్కడ కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడ్డారు.

ఫెడరల్ క్యాస్ట్రోకు ఘన నివాళి



ఫెడరల్ క్యాస్ట్రోకు నివాళులర్పిస్తున్న పి.మధు, జిల్లా కమిటీ సభ్యులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: అమెరికా సామ్రాజ్య వాదం గుండెల్లో సింహస్వప్నంలా నిలిచిన వేగుచుక్క కామ్రేడ్ ఫెడరల్ క్యాస్ట్రో అని సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు పి.మధు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో క్యూబా మాజీ అధ్యక్షుడు కామ్రేడ్ ఫెడరల్ క్యాస్ట్రో శత జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫెడరల్ క్యాస్ట్రో పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని సీపీఎం శ్రేణులు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి, కడియాల మోహన్, చంద్రకాంత్, రాజ్‌కుమార్, జగన్ పాల్గొన్నారు.

‘వర్ధమాన దేశాలపై ఆంక్షలు విధించడం తగదు’



అంబేడ్కర్ చౌరస్తాలో ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరముందని, వర్ధమాన దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు విధించడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఐటీయూ, ఏఐటీయూసీ, బీకేఎంయూ, ఏఐఏడబ్ల్యూ తదితర సంఘాల ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా ఆంక్షలు విధిస్తున్నారన్నారు. భారత్‌పై 50 శాతం పన్ను విధిస్తూ పైశాచికానందం పొందుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కిల్లె గోపాల్, ఖమర్‌అలీ, వర్ద గాలెన్న, చంద్రకాంత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీని ప్రభుత్వంలో వి లీనం చేసి కొత్త చరిత్ర సృష్టించాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ బకాయిలు, 8 గంటల డ్యూటీ సౌకర్యం, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, 2021–25 పీఆర్‌సీ బకాయిలు, ఆర్టీసీ ముస్లిం ఉ ద్యోగులకు అజ్మీర్‌షరీఫ్ దర్గా వెళ్లడానికి ఉచిత బ స్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీల సంక్షేమం కోసం రాజీవ్ యువ స్కీమ్, ఉర్దూ అకాడమీ అభివృద్ధి, మజీద్ ఇమా, మౌజన్‌ల వేత నాల కోసం రూ.273 కోట్లు విడుదల చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రంగనాయకస్వామికి పూజలు

జడ్చర్ల టౌన్: బాదేపల్లి పెద్దగుట్టపై ఉన్న రంగనాయకస్వామిని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. రంగనాయకస్వామికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జక్కరఘునందన్‌రెడ్డి, అయ్యంగారి ప్రభాకర్, జిట్టా వెంకటేశ్ స్థానిక బీజేపీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, కందూర్ రమేష్, పిల్లి సూర్య నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి ఉన్నారు.

మహిళను రక్షించిన పోలీసులు

మహబూబ్‌నగర్ క్రైం: ప్రమాదవశాత్తు పెద్ద డ్రైనేజీలో జారిపడిన మహిళను పోలీసులు రక్షించి చికిత్స కోసం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద డ్రైనేజీలో బుధవారం సాయంత్రం పాత తోటకు చెందిన ఎల్లమ్మ ప్రమాదవశాత్తు జారి పడింది. మహిళను గమనించిన స్థానికులు డయల్ 100కు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలానికి వన్ టౌన్ సీఐ అప్పయ్య బృందం చేరుకుని మహిళను రక్షించి జనరల్ ఆస్పత్రికి తరలించారు.